## సోదర సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ప్రజలకు మంత్రి తన్నీరు హరీష్‌రావు రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అక్కా తమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబందన్ అని అన్నారు. ఈ మంచి అనుబంధాన్ని అప్యాయతను పర్వదినాన్ని అనందంగా జరుపుకోవాలన్నారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా పండుగను జరుపుకుంటారని తెలిపారు. సోదరుడు, సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్లాస్టిక్‌తో తయారు చేసిన రాఖీలు కాకుండా సహజ సిద్దంగా ఉండే అకులు, పువ్వులతో ఈ ఏటా నుండే తమ్ముళ్లకు అన్నయ్యలకు ఏకో ఫ్రెండ్లీ రాఖీ కట్టాలి అనే కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు అని సిద్దిపేట నియోజకవర్గ మహిళలలు స్పూఫర్తిగా నిలుస్తున్నారని మానవ అరోగ్యం పట్ల అలోచించి మహిళలు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో నిరంతరం కొనసాగాలని అకాంక్షించారు.




## గొర్రెలను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే


గొర్రెలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పట్టణంలోని 42 మంది లబ్దిదారులకు బుధవారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ గొర్రెలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ గొల్ల కుర్మల సంక్షేమా నికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రెండవ దఫా గొర్రెల ను పంపిణి చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు గొల్ల కుర్మలను విస్మరించి పాలన చేశాయని గొల్ల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి పాపరాజ్ ఆరోపించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, కురుమ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు సోము పెద్దగొల్ల పాల్గొన్నారు.


స్వామి వారిని దర్శించుకుంటున్న లోకేష్ వైష్ణవ్

## కొమురవెల్లి మల్లికార్జున స్వామికి లోకేష్ వైష్ణవ్ ప్రత్యేక పూజలు

**కొమురవెల్లి, అగస్టు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని బుధవారం దక్షిణ మధ్య డివిజన్ రైల్వే మేనేజర్ లోకేష్ వైష్ణవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొమురవెల్లి దేవాలయం వద్ద రైల్వే హాల్డింగ్ స్టేషన్ ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వే లైన్ 3 యేండ్లలలో పూర్తి పనులు చేస్తామన్నారు. కొమురవెల్లి రాజీవ్ రహదారి తిమ్మారెడ్డిపల్లి వద్ద హల్ట్ స్టేషన్ ఏర్పాటు చేసి పలు రాష్ట్రాల నుంచి కొమురవెల్లి వచ్చే భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్, సిద్దిపేటలో రేక్ పాయింట్ ఏర్పాటు చేయడంతో పాటు రైతులు పండించిన పంటను ఎగుమతి చేయడానికి రైతులకు కావాల్సిన ఎరువులను దిగుమతి చేసుకోవడానికి వ్యాపార సౌలభ్యం కలుగుతుందన్నారు. జనవరి నెలలో రైల్వే లైన్ పనులు పూర్తి చేసి సికింద్రాబాద్ మనోహరాబాద్ నుంచి సిద్దిపేట వరకు రైల్వే పనులను మూడు నెలలో పూర్తి చేసి రైళ్లను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అలయ ఏఈవో అంజయ్య, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, గ్రామస్తులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులకు ఉత్తీర్ణత పత్రాలు అందజేత

### - మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్చకులు


అర్చకులకు ఉత్తీర్ణ పత్రాలు అందచేస్తున్న మంత్రి ఇంద్రకరరెడ్డి

**సదాశివపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** జనవరి మాసంలో నిర్వహించిన అర్చక పరక్షీల్లో ప్రతిభ చాటిన అర్చకులు బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరరెడ్డి ఉత్తీర్ణత పత్రాలను పంపిణి చేశారు. ఉత్తీర్ణత పత్రాలను అందచేసిన మంత్రి ఇంద్రకరణ్‌కు అర్చకులు మర్యాద పూర్వకంగా సన్మానించారు. మంత్రిచే ఉత్తీర్ణత పత్రాలు అందుకున్న వారిలో అర్చకులు మడపతి మహేష్ స్వామి, సిద్దు స్వామి తదితరులు ఉన్నారు.

## మంజీర నదిలో యువ రైతు గల్లంతు

### -గాలింపు చర్యల్లో లభ్యమైన మృతదేహం


గోపాల్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**కొల్చారం, ఆగస్టు30 ప్రభాతవార్త:** మంజీరా నదిలో యువ రైతు గల్లంతై శవమై తేలిన ఘటన కొల్చారం మండలం సంగాయిపేట శివారులోని ఎత్తిపోతల పథకం సమీపంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మంగలి గోపాల్ (45) అదే గ్రామానికి చెందిన ఎండబ్లె మల్లేశంగౌడ్ మోటార్‌ను మరమ్మత్తుల కోసం మంగలి గోపాల్‌ను తీసుకొని మంజీరా ఎత్తిపోతల పథకం వద్ద ఉన్న తన లిఫ్ట్ వద్దకు వెళ్లి మోటారును బయటకు తీస్తుండగా ప్రమాదశాత్తు కాలు జారి గోపాల్ మంజీరా నదిలో పడి గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చెందిన గజ ఈతగాళ్ల సహాయంతో గోపాల్ కోసం మంజీరా నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు గోపాల్ శవమై కనిపించాడు. వెంటనే గజ ఈతగాళ్ల సహాయంతో శవాన్ని ఒడ్డుకు చేర్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య లక్ష్మీ, ఇద్దరు కూతుర్లు సౌజన్య, సంధ్యలు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## యోగా గురువు సతీష్‌కు జాతీయ అవార్డు

**సిద్దిపేట రూరల్, అగస్టు 30, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర యోగాసాన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రముఖ యోగశిక్షకులు తోట సతీష్‌ను 2023 సంవత్సరంకు గానూ జాతీయ బెస్ట్ టెక్నికల్ అఫీషియల్ అవార్డు వరించింది. యోగాసనా భారత్ అధ్యక్షులు ఉదిత్‌సేథ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయదీప్‌అర్య బుధవారం ఉత్తర్వులను విడుదల చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి సతీష్‌కు అపూర్వ అవకాశం లభించింది. తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ(టెక్నికల్)గా వ్యవహరిస్తున్న అయన గత సంవత్సరం జాతీయ క్రీడలకు, ఖేల్ ఇండియా గేమ్స్, ఫెడరేషన్ గేమ్స్‌లలో టెక్నికల్ అఫీషియల్‌గా విధులను సమర్థవంతంగా నిర్వహించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. ఈ ఈ మేరకు మంత్రి హరీష్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు,ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, పాల సాయిరాం, తోట అశోక్, విక్రమ్‌రెడ్డి, అంజ య్య తదితరులు అభినందించారు.

# నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ సునీతారెడ్డికే..!

**నర్సాపూర్, అగస్టు 30,ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల నేపధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల 22 తేదీనా బిఆర్ఎస్ పార్టీ తొలివిడత ఎమ్మెల్యేల టికెట్‌లను ఖరారు చేయగా మెదక్ జిల్లాలో గల పది నియోజకవర్గాలకు గాను 9 టిక్కెట్లను ఖరారుచేసి నర్సాపూర్‌నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్టు ఖరారు చేయక పెండింగ్ లోఉంచిన విషయం అందరికి తెల్సిందే. దీంతో నర్సాపూర్ నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మాజీ మంత్రి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యేల టికెట్ రేసులో ఉన్నారు. నర్సాపూర్ టికెట్ పెండింగ్ లో ఉంచగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఖంగు తిన్నారు.అయితే నర్సాపూర్ స్థానానికి మాజీ మంత్రి మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి కే ఖరారు చేసినట్లు అధికార పార్టీ వర్గాల ద్వార తెలిసింది.ఆ మరుసటి రోజే ఈనెల 24 తేదీనా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు అందరు కలిసి రాష్ట్ర మంత్రి హరీష్‌రావు ఇంటిని ముట్టడించి ఆందోళన చేసినప్పటికి అధిస్టానం పట్టించుకోలేదు. నర్సాపూర్ అసెంబ్లీ స్థానాన్ని మాజీ మంత్రి మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి కే కేటాయించినట్లు అధికార పార్టీ వర్గాల ద్వార తెలిసింది. సునీతాలక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నప్పుడే నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టు ను ఇస్తామని అప్పుడే అధిస్టానం ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. ఈమేరకు నర్సాపూర్ ఎమ్మెల్యేటికెట్టును సునీతాలక్ష్మారెడ్డి కే ఇవ్వనున్నట్లు అధికార వర్గాల ద్వార తెలిసింది.అయితే సునీతాలక్ష్మారెడ్డి రాజకీయ జీవితం ఎలామొదలైంది. ఈ మేరకు సునీతాలక్ష్మారెడ్డి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మొట్ట మొదటగా నర్సాపూర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు అప్పటి నుండి ఆమె కాంగ్రెస్ పార్టీలోనే ఉంటు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా,మంత్రిగా పని చేసి 2014 లో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతిలో ఓటమీ చెందారు. అనంతరం ఎంపి ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన అనంతరం సునీతాలక్ష్మారెడ్డి కి సిఎం కెసిఆర్ రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ గా క్యాబినెట్ హోదా కల్పించారు. అంతేగాక సునీతాలక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తు ప్రజల సుఖదు:ఖాల్లో పాలుపంచుకుంటు అందిరి మన్ననలు పొందారు కాగా సునీతారెడ్డికే నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్లు వస్తుందన్న సంకేతాలు రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ తనకే రేటాయించాలంటు నియోజకవర్గంలోని తన అనుచరులతో పెద్ద ఎత్తున ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. కాగా నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టు తనకే వస్తుందని సిఎం కెసిఆర్ తనకు ఎలాగైన టికెట్టు ఇస్తాడన్న నమ్మకం ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టును వదులుకునేది లేదని ఎమ్మెల్యే మదన్‌రడ్డి ఆత్మ విశ్వాసంతో ఉన్నారు. అయితే సునీతారెడ్డి మాత్రం మౌనంగా ఉంటు తనకే నర్సాపూర్ టికెట్టు వస్తుందన్నా ధీమాతో ఉన్నారు. కాగా ప్రస్తుతం నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టు మాజీ మంత్రి రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డికే వస్తుందని విశ్వాసనీయ వర్గాల ద్వార తెలిసింది. అయితే నర్సాపూర్ ఎమ్మెల్యేటికెట్టు సునీతాలక్షారెడ్డికి ఇచ్చి సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిక్కి ఏదైనా నామినేటెడ్ పదవులు ఇస్తారేమో వేచి చూడాల్సిందే మరి.


మాజీ మంత్రి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి (ఫైల్)

# చంద్రశేఖర్ రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్సాహం

### మొదటి ప్రసంగంలోనే ఆకట్టుకున్న కాంగ్రెస్ అభ్యర్థి

**జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** జహీరాబాద్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ జెట్టి గీతారెడ్డి అనారోగ్యం బారిన పడటంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో గత కొంత కాలంగా స్థబ్దత ఏర్పడిందని చెప్పడం అతిశయోక్తి కాదు. శాసన సభ ఎన్నికలు తన్నుకుని వస్తుండటంతో నాయకులు లేక పరేషాన్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆక్సిజన్ ఎక్కించినట్లుగా మాజీ మంత్రి, వికాబారాబాద్ మాజీ ఎమ్మెల్యే జహీరాబాద్ స్థానం నుంచి పోటీకి సై అని చెప్పడమే కాకకుండా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయి తొలి సమావేశం నియోజకవర్గంలోని తన స్వంత మండలమైన కోహీర్‌లోని స్వగ్రామమైన రాజనెల్లిలో ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగించడంతో నాయకుల్లో నూతన ఉత్సాహం నిండుకుంది. బిఆర్ఎస్ పార్టీకి దీటైన అభ్యర్థి వచ్చాడంటూ నాయకులు, కార్యకర్తలు చర్చించుకోవడం కావనవచ్చింది. డాక్టర్ చంద్రశేఖర్ స్వగ్రామం కోహీర్ మండలం రాజనెల్లి అయినప్పటికి తండ్రి ఉద్యోగ రీత్యా రంగారెడ్డి జిల్లా మర్పల్లిలో సేవలు అందించాల్సి రావడంతో చంద్రశేఖర్ విద్యాభ్యాసం మర్పల్లిలో కొనసాగింది. పశువైద్యాధికారిగా వైద్యునిగా పశువులకు సేవలు చేస్తూ ఉన్న తరుణంలో 1985లో మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ తారక రామారావు వికారాబాద్ నుంచి చంద్రశేఖర్‌కు శాసన సభకు పోటీ చేయించగా టిడిపి అభ్యర్థిగా శాసన సభ తలుపులు మొదటి మారు తట్టారు. నాటి నుంచి 5 పర్యాయాలు వికారాబాద్ శాసన సభ్యులుగా, రెండు మార్లు మంత్రిగా ప్రజలకు సేవలందించారు. చంద్రశేఖర్‌కు రాజకీయ అనుభవం పుష్కలంగా ఉండటంతో పాటు ఆర్థికంగా బలంగా ఉండటంతో ఇక తమదే విజయం అంటూ కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ చంద్రశేఖర్ అర్ధాంతి సైతం జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డిపల్లి వాసి కావడం మరింత బలం చేకూరినట్లయిందని నాయకులు చర్చించుకుంటున్నారు. ఇటీవల రాజనెల్లిలో నిర్వహించిన తొలి సమావేశంలో నియోజకవర్గంలోని సమస్యలను తెలుసుకుని చంద్రశేఖర్ చేసిన ప్రసంగం ప్రజలను ఆకట్టుకుంది. చంద్రశేఖర్‌కు రాజకీయ అనుభవంతో పాటు ఆర్థికంగా బలంగా ఉండటంతో కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న జహీరాబాద్‌పై తిరిగి కాంగ్రెస్ జండా ఎగరడం తథ్యమని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే జహీరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించి తన మార్కును నిరుపించుకునేందుకు డాక్టర్ చంద్రశేఖర్‌రావు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.


రాజనెల్లిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ (ఫైల్)

# జెఎన్‌టియులో ఘనంగా ఓరియంటేషన్ దినోత్సవం



జెఎన్‌టియు సుల్తాన్‌పూర్ కళాశాలలో ఓరియంటేషన్ డేను జ్యోతి

**పుల్కల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** జెఎన్‌టియు సుల్తాన్‌పూర్ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులతో ఓరియంటేషన్ దినోత్సవాన్ని ఘనంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియ రిజిస్ట్రార్ ఆచార్య మంజూరు హుస్సేన్, ఈపూర్ సిఐఐ చైర్మన్ అనిల్‌కుమార్‌లు, గౌరవ అతిథిగా పర్యావరణ కేంద్రం విభాగాధిపతి డాక్టర్ టి విజయలక్ష్మిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులుగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య మంజూర్ హుస్సేన్, సిఐఐ చైర్మన్ అనిల్ కుమార్, డాక్టర్ విజయలక్ష్మిలు మాట్లాడుతూ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందన్నారు. విద్యార్థులు క్యాంపస్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉద్యోగాలు చేసే వారిగా కాకుండా ఉద్యోగాలు అందించే వారిగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత, సామాజిక, ప్రపంప ప్రయోజనాల కోసం అధిక నాణ్యత విద్య ప్రముఖ్యతపై వివరించారు. కళ్శాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి నర్సింహారావు మాట్లాడుతూ కళాశాలలో విద్యను అందుకునేందుకు చేరిన విద్యార్థులకు స్వాగతం పలికారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో కూడిన విద్యను అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫార్మసి విభాగం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సునీతరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు,, విభాగాధిపతులు ఆచార్య బివి రాం నరేష్ యాదవ్, ఆచార్య పద్మావతి, ఆచార్య ప్రసన్న లక్ష్మి, ఆచార్య జోషి శ్రీపాద్, ఆచార్య రజనీష్, బోధన, భోధనేతర సిబ్బంది, మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయడమే లక్ష్యం

### కలెక్టర్ బీఎల్‌వోలకు ఆదేశాలు

**మెదక్ అర్బన్, ఆగస్టు30 ప్రభాతవార్త:** పారదర్శకంగా ఆరోగ్యవంతమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలని బీఎల్‌వోలను జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల బీఎల్‌వోలకు ఒక రోజు శిక్షణా కార్యనరకమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఆయా పోలింగ్ కేంద్రాల బీఎల్‌వోలు మాత్రమే విధులు నిర్వర్తించాలన్నారు. వచ్చే నెల 2,3వ తేదీల్లో నిర్వహించే ప్రత్యే ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. మహిళా ఓటర్లు వంద శాతం నమోదయ్యేలా బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి ఫారం-6 ద్వారా నూతన ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. నూతన ఓటర్ల నమోదుతో పాటు ఫారం-7 ద్వారా అన్ని రాజకీయ పార్టీలు ఏంజెంట్లు, యువజన సంఘాల సభ్యులతో కలిసి గ్రామస్తులతో చర్చించి చనిపోయిన ఓటర్లందరి పేర్లు జాబితా నుండి తొలగించాలన్నారు. ఓటర్ లీస్టులో తప్పుల సవరణ కోసం ఫారం-8 ద్వారా తప్పుల సవరణ చేయాలన్నారు. ట్రాన్స్‌జెండర్, అనాధాలను ఓటరుగా నమోదు చేయుటకు బీఎల్‌వోలు ఆఖరి నిర్ణయం తీసుకుని నమోదు చేయాలన్నారు. 09 సెప్టెంబర్, 2023న ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో చునావ్ పాఠశాల కార్యక్రమం నిర్వహించాలని, అందులో యువతీ యువకులు, రిసోర్స్ పర్సన్లను, ఎస్‌హెచ్‌జీ గ్రూపులు, టీచర్లను భాగస్వామ్యం చేసి విస్తృత ప్రచారం చేసి అక్కడా 18-19 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఓటరు జాబితాను సూపర్‌వైజర్లు, సహాయ ఎన్నికల అధికారులు క్రాస్ చెక్ చేయాలన్నారు. అక్టోబర్ 4వ తేదీన తప్పులు లేని తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. బీఎల్‌వోలు తమ పోలింగ్ కేంద్రం పరిధిలో శాశ్వతంగా వలస పోయిన వీవీఐపీ ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీల ఏజెంట్లు, గ్రామస్థులతో చర్చించి జాబితా నుండి తొలగించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎఫ్‌వో రవిప్రసాద్, ఆర్డీవోలు అంబదాస్, రాజేశ్వర్, జయచంద్ర, డిడబ్ల్యువో బ్రహ్మాజీ, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, సూపర్ వైజర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

## సునీతారెడ్డి పై గవర్నర్ కు పిర్యాదు చేస్తాం : సింగాయిపల్లి గోపి

**నర్సాపూర్, ఆగస్టు 30,ప్రభాతవార్త:** గౌరవ ప్రదమైన హోదాలో ఉండి రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం ఎంత వరకు సమంజసమని ఈ మేరకు సునీతారెడ్డి పై గవర్నర్ కుపిర్యాదు చేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అండదండలతో నియోజకవర్గంలో ఆయన అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. 2014 లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆస్తులు ఆయన అనుచరుల ఆస్తులు ఎంత ఉన్నాయో ప్రస్తుతం ఎంత ఉన్నాయో చెపాలన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అవినీతి పరుడనే మచ్చతోనే ప్రస్తుతం మదన్‌రెడ్డికి బిఆర్ఎస్ టికెట్టు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టారని అన్నారు. బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బిజెపి శివ్వంపేట అధ్యక్షులు రవిగౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## జిల్లాలో 1360,48 కోట్ల రుణమాఫీ

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో 1,75,719 మంది రైతులకు గానూ 1360,48 కోట్ల రూపాయాల రుణమాఫీ వర్తిస్తుందని 99 వేల 999 రూపాయాల లోపు రుణం ఉన్న 79178 మంది రైతులకు ప్రభుత్వం రూ.409.222 కోట్ల రూపాయాల రుణ మాఫీ డబ్బు ఖాతాలలో వేయగా 70 వేల 770 మంది రైతుల ఖాతాలలో ఇప్పటీ వరకు 359.09 కోట్లు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రైతు రుణమాఫీ 2018పై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. వ్యవసాయశాఖ అధికారులు మాఫీ జాబితాను గ్రామాల వారిగా సరి చేసి డబ్బులు జమకాని రైతుల రుణఖాతాలోంచి సేవింగ్ ఖాతాలోకి డబ్బులు జమ చేయాలన్నారు. 1 లక్ష రూపాయా లు, అపైన ఉన్న రైతు రుణాల మాఫీ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుందని అన్నారు. రైతు రుణమాఫీ ప్ర క్రియను పర్యవేక్షించేందుకు ప్రతి బ్యాంకుకు ఒక నోడల్ అధికారిని నియమించాలని ఎల్డిఎం సత్యజిత్‌కు సూచించారు. వారం వారం రైతు రుణ మాఫీపై సమీక్షిస్తామని తెలిపారు. కొత్త రుణాలను పొందేందుకు లేదా రెన్యువల్ చేసుకునేందుకు ప్రతి ఒక్క రైతు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్, అధార్ కార్డు జిరాక్స్ కాపీలతో వ్యవసాయ అధికారులు సూచించిన తేదీలలో సోమవారం నుంచి గ్రామాల వారీగా బ్యాంకులకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ స్ట్రీట్ వెండర్ రుణాల పై బ్యాంకర్లతో చర్చించారు. కార్యక్రమంలో వ్యవసాయధికారి శివప్రసాద్, పీడీ మెప్మా హన్మంతరెడ్డి, ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ అశాలత, యుబీఐ చీఫ్ మేనేజర్ అలం, ఇరత బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు అనుగుణంగా కార్యాలయంలో ఏర్పాట్లు చేసుకోవాలి

శాసనసభ ఎన్నికల విధుల నిర్వహణకు అనుగుణంగా కార్యాలయంలో ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ కలెక్టరేట్ సిబ్బందికి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ విభాగం, వివిధ సెక్షన్లను, నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్‌ను విజిట్ చేసి స్కానర్లు, స్టేషనరీ, ఉద్యోగుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న శాసనసభ సాధారణ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కలెక్టర్ కార్యాలయం నుంచి పర్యవేక్షించాల్సి ఉన్నందున ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన సౌకర్యాలను సెక్షన్ల వారిగా సమకూర్చాలని ప్రతి సెక్షన్ వద్ద ఎన్నకల విధులు నిర్వహించే అధికారి పేరు, హోదా నిర్వహించే విధుల వివరాలను బోర్డుల ద్వారా ఏర్పాటు చేయాలన ఏవో అబ్దుల్ రహమాన్‌ను అదేశించారు. నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ ద్వారా నిర్వహించే ఎన్నికల విధుల చార్టును రూపొందించి ప్రదర్శించాలని ఎన్నికలకు సంబంధించి ప్రజల నుంచి డిస్టిక్స్ కాల్ సెంటర్ 1950కి ఫోన్ ద్వారా వచ్చే సందేహాలను, ఫిర్యాదులను సమర్థవంతంగా నిర్వహించి ప్రతి కాల్‌ని రిజిస్టర్‌లో రికార్డు చేయాలన్నారు. సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వాహణకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని ఇక్కడి నుంచి పర్యవేక్షించాలని డిస్టిక్ మేనేజర్ అనంద్‌ను అదేశించారు. కలెక్టర్ వెంట ఎలక్షన్ డీటీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పది అడుగుల రాఖీ చిత్రం ఆవిష్కరణ

**గజ్వేల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు రాఖీ పౌర్ణమి సందర్భంగా వివిధ రకాల పూసలు, కుందన్స్‌తో 10 అడుగుల భారీ రాఖీ చిత్రాన్ని చిత్రించి రామ కోటి కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే ఎంతో మహత్తరమైన పండుగ రాఖీ పండుగ అన్నారు. సోదరుల క్షేమాన్ని కోరుతూ సోదరీమణులు రాఖీలు కట్టడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం రాఖీ కట్టే తమ అక్క ఈసారి లేదని, తమ అక్క మధుర జ్ఞాపకాలతో ఈ చిత్రాన్ని చిత్రించినట్లు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### తపస్ జిల్లా అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి

**కొండపాక, ఆగస్టు 30, ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్దికరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉడేం రఘువర్ధన్ రెడ్డి ఉద్యోగుల నిరహార దీక్షకు మద్దతు తెలిపి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరహార దీక్ష మూడవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ ఏర్పాడిన తర్వాత తాత్కాలిక, ఒప్పంద ఉద్యోగులు ఎవరు ఉండకూడదని అందర్ని శాశ్వత ఉద్యోగులుగా నియమిస్తామని సీఎం కేసీఆర్ మాట ఇచ్చడన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొవాల్సిన భాద్యత సీఎం కేసీఆర్ పై ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడి 9 సంవత్సరాలు దాటి పోతున్న ఇచ్చిన హామిని నెరవేర్చకపోవడం బాధకరమన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 15 సంవత్సరాల నుండి చాలిచాలని వేతనాలతో కుటుంభాలను పోషించుకుంటు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిని విజయవంతం చేయడంలో వారి పాత్ర ఎంతో ఉందన్నారు. అలాంటి వారికి ఉద్యోగ భద్రతలేక, తగిన వేతనాలు లేక ఎంతో మనసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్దికరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మదన్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ రావాలంటూ పాదయాత్ర


పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**శివ్వంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి మళ్లీ ఎమ్మెల్యే టికెట్ రావాలని ఆకాంక్షిస్తూ మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతినవీన్‌గుప్త ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. మదన్‌రెడ్డికి సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని శివ్వంపేట నుండి సంగారెడ్డి జిల్లా బొంతపల్లి శ్రీవీరభద్ర స్వామి దేవాలయం వరకు 30 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించడం జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ జెండాఊపి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం చిన్నగొట్టిముక్కుల మీదుగా చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి దేవస్థానం చేరుకొని అడవిలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయంలో నవీన్‌గుప్త అనుచరులతో కలిసి మదన్‌రెడ్డికి టిక్కెట్ రావాలని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సంఘీభావం తెలిపిన ఎంపీపీ హరికృష్ణ, శ్రీధర్‌గుప్త..**

ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి టికెట్ రావాలని మాజీ ఉప సర్పంచి స్రవంతి నవీన్‌గుప్త ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, శ్రీపాద ట్రస్టు చైర్మన్ పైడి శ్రీదర్‌గుప్తలు చాకరిమెట్ల వద్ద పాదయాత్ర చేస్తున్న నాయకులను కలిసి సంఘీభావం ప్రకటించి నాయకులతోకలిసి కొంతదూరం పాదయాత్ర చేశారు. చిన్నగొట్టిముక్కుల చౌరస్తాలో సర్పంచి బాలమణినరేందర్, ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశరథ పాదయాత్రకు స్వాగతం పలికారు.

**మూడోసారి మదన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తాం..**

**మాజీ సర్పంచి స్రవంతి నవీన్‌గుప్త**

నర్సాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తూ నిత్యం పేద ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న మదన్‌రెడ్డిని ముచ్చటగా మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని శివ్వంపేట మాజీ సర్పంచి స్రవంతి నవీన్ గుప్త అన్నారు. ఎమ్మెల్యే టికెట్ రావాలని తమతో కలిసి పాదయాత్రలో పాలుపంచుకొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లూరి ముత్యాలుపటేల్, గౌడ సంఘం మండల అధ్యక్షులు కొడకంచి రవీందర్‌గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ కోశాధికారి బండారి గంగాధర్, మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, కమలయ్యగారి వెంకటేష్, బిచకుంద అంజయ్య, దేవనబోయిన కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ బొద్దుల భిక్షపతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీయొద్దీన్, వారాల గణేష్, కొడకంచి గణేష్‌గౌడ్, వజ్జ శ్రీనివాస్, లష్కరి ఆంజనేయులు, ఇసుగారి అరుణ్, పెద్దపులి సతీష్, కుమ్మరి నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


శిశు మందిర్‌లో రాఖీ కడుతున్న విద్యార్థినులకు విద్యార్థులు

## శ్రీసరస్వతి శిశుమందిర్‌లో రక్షాబంధన్

**మెదక్ అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మెదక్ శ్రీసరస్వతి శిశుమందిర్‌లో రక్షాబంధన్ కార్యక్రమం రంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యకారిణి సభ్యులు పొద్దర్ ఉమా మాట్లాడుతూ మన మందరం ఐక్యతతో ఉండాలని అన్నారు. ఒకరికొకరం రక్షగా ఉంటూ దేశానికి రక్షణగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఆచార్యులు, ప్రబంధకారిణి సభ్యులు అందరూ ఒకరికొకరు రక్షలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు మెంగని నారాయణ, సమితి కోశాధికారి మంకాల అశోక్, పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శి ఉప్పల మత్యేంద్రనాథ్, ప్రధానాచార్యులు వెల్లంకి సుధారాణి, ఆచార్యులు పాల్గొన్నారు.

**హవేలిఘనపూర్ పాఠశాలలో...**


రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థినిలు

**హవేలీఘన్‌పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** హవేలీఘన్‌పూర్ పాఠశాలలో బుధవారం ముందస్తు రాఖీ పండగ వేడుకలు విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులచే రాఖీబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ఒకరికి ఒకరు రాఖీ కట్టి రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రాజశేఖర్, నాగేందర్, శ్రీనివాస్, మహేష్, శ్యామల, స్వప్నశ్రీ పాల్గొన్నారు.

**మంజీరా విద్యాలయంలో...**

**రామాయంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** పట్టణంలోని మంజీర విద్యాలయంలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆముదం వెంకటేశం మాట్లాడుతూ రాఖీ పండుగను ఎందుకు జరుపుకుంటాం, రాఖీ పండుగ విశిష్టతని అన్నా చెల్లెళ్ల అను బంధాలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అలాగే పాఠశాల విద్యార్థులచే మంత్రోపదేశం చేయించి నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి రక్షా అనే ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాస్టర్ సురేష్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, శ్రీనివాస్, మౌనిక, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రాఖీ పండుగ



పోలీస్ సిబ్బందికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి లత, రాజయోగ టీచర్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** రాఖీ పండుగను పురస్కరించుకుని చిన్నశంకరంపేటలోని పోలీసు సిబ్బందికి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి బ్రహ్మకుమారి లతా, రాజయోగ టీచర్ రాఖీలను కట్టి శుభా కాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదరి,సోదరా భావంతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్ ఇవ్వండి

**-ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన రామ్‌చరణ్‌యాదవ్**


ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రామ్‌చరణ్‌యాదవ్

**మెదక్ అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** బాల్యంనుండే స్వయం సేవక్, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్త నుండి జిల్లా అధ్యక్షుని వరకు 1990 సంవత్సరంలో ప్రథమవర్ష పూర్తి జగిత్యాల లో సంఘపరంగా మెదక్ శివాజీ సహాయం శాఖ ముఖ్య శిక్షక్ శాఖ కార్య వాహ నగర కార్యవాహ, ఖండ శారీరక్ ప్రముఖ్ 1966 నుండి 1998 వరకు ఏబీవీపీలో క్రియాశీల సభ్యునిగా బాధ్యతలు నిర్వహించిన నాకు పార్టీ అధిష్టానం గుర్తించి టికెట్ ఇవ్వాలని బుధవారం ఎలక్షన్ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు ఎమ్మెల్యే అభ్యర్థి కొరకు బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు చోళ రామ్‌చరణ్ యాదవ్ బయోడేటా సమర్పించడం జరిగింది.

## దామోదర రాజనర్సింహను కలిసిన మండల నాయకులు


దామోదర రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సీడబ్ల్యూసీ శాశ్వత సభ్యుడు, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి కొర్విపల్లి రాంచందర్, సోషల్ మీడియా మదూర్ నవీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కడిగాళ్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## దామోదర రాజనర్సింహను సన్మానించిన కాంగ్రెస్ కార్యకర్తలు

**రామాయంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహను కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం రామాయంపేటలో ఘనంగా సన్మానించారు. పీసీసీ సభ్యులు సుప్రభాతరావు, మ్యాడం బాలక్రిష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపిక చేయడం హర్షణీయమని వారు అన్నారు. దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయం ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెదక్, రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, హఫీజ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు మూడవత్ అశోక్ నాయక్, వైస్ ఎంపీపీ సత్యం గౌడ్, ఎంపీటీసీలు గొండ స్వామి, ప్రసాద్‌గౌడ్, సీనియర్ పంతులు భూమన్న, అక్బర్, డాకి స్వామి, నాగిరెడ్డి, అల్లాడి వెంకటేష్, సిద్దన్న, కడియాల మల్లేష్, పెండల రమేష్, మదూర్ నవీన్, సల్మాన్, నవీన్ చౌదరి, నాగేందర్, చింటూ, సంపత్, నర్సింలు నాయక్, సుధాకర్, క్రిష్ణ, కిషన్, మధు తారక్, కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


దామోదర రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ నాయకులు


డిఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

## ఎస్‌జిటి టీచర్ల పట్ల వివక్ష తగదు

**-తపస్ జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం**

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 30 ప్రభాతవార్త:** జూలై, ఆగస్టు మాసాల్లో జరిగిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో పాల్గొన్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు టీ,స్నాక్స్, భోజన సౌకర్యం కల్పించకపోవడంపై తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖపై తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 29 నుండి ప్రారంభమైన ఉన్నతి శిక్షణా తరగతుల్లో స్కూల్ అసిస్టెంట్లకు, పండిట్‌లకు అన్ని సౌకర్యాలు కల్పించడం స్వాగతిస్తున్నామని, ప్రాథమిక ఉపాధ్యాయులకు, హైస్కూల్ ఉపాధ్యాయులకు మధ్య వివక్ష చూపడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా ప్రాథమికపాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కల్పించాలని, ఎఫ్ఎల్ఎన్‌లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు కూడా ప్రతి ఒక్కరికి 1000 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ ఇవ్వాలని డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు.

## బాధిత కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత

**తొగుట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బతుకమ్మకుంటలో నీటమునిగి చనిపోయిన దాకని స్వామి బాధిత కుటుంబాన్ని ఎంపిటిసి సుతారి లలితారమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారు. అనంతరం బాధితకుటుంబానికి బియ్యంతోపాటు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువతఅధ్యక్షులు మాదాస్ అరుణ్‌కుమార్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఒర్రె అంజనేయులు, నాయకులు రాదం భాస్కర్‌గౌడ్, ఎర్రోళ్ల చంద్రయ్య, చిప్ప అంజనేయులు, చిక్కుడు అంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఎరువుల వివరాలను నమోదు చేయాలి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** రైతులకు అందించిన ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ ఏడీఏ విజయనిర్మల డీలర్లకు సూచించారు. బుధవారం గవ్వలపల్లిలో ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల స్థితి ఈ-పాస్ క్లియరెన్స్ వంటి అంశాలపై డీలర్లకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ అనుమతులు లేని విత్తనాలను విక్రయించినా, అధిక ధరలకు విత్తనాలను అమ్మినా చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డీసీసీబి బ్యాంకు మేనేజర్ ఎల్లయ్యతో మాట్లాడి పంట రుణమాఫిపై ఆరాతీశారు. రైతులు రుణమాఫీ వివరాలను బ్యాంకు వద్దకు వెళ్లి తెలుసుకోవాలని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయశాఖ అధికారి లక్ష్మీ ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు ఉన్నారు.


చిన్నశంకరంపేటలో డీసీసీబి బ్యాంకు మేనేజర్ ఎల్లయ్యతో మాట్లాడుతున్న ఏడీఏ విజయనిర్మల

## సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలి

**-టిపిసిసి ఉపాధ్యక్షుడు సురేష్ షెట్కార్**


తహసీల్దార్ గ్రేసీబాయితో మాట్లాడుతున్న సురేష్ షెట్కార్ తదితరులు

**పెద్దశంకరంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్‌షెట్కార్ అన్నారు. మండల పరిధిలోని టెంకటి, కట్టెల వెంకటాపూర్‌కు సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను మంజూరు కావడంలో జాప్యం జరుగుతున్న విషయంపై బుధవారం పెద్దశంకరంపేట తహశీల్దార్ గ్రేసీబాయిని కలిసి వారికి చెక్కులు దొందరగా మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, గృహలక్ష్మీ, దళితబంధు, బీసీబంధులాంటి సంక్షేమ పథకాలను పార్టీల పరంగా కాకుండా అర్హులకు అందించాలని అన్నారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జైహింద్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాయిని మధుసూదన్, పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్‌గౌడ్, రవీందర్, రఘుపతి, సాయిలు, జహంగీర్, భాను తదితరులు ఉన్నారు.

## మీ-సేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

**పెద్దశంకరంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం పెద్దశంకరంపేట మండల మీసేవ నిర్వాహకులు తహశీల్దార్ గ్రేసిబాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని రోజులుగా మీసేవ నిర్వాహకులు తమ సమస్యల పరిష్కార సాధనకై అధికారులను కలిసి వినతిపత్రాలు ఇస్తున్నామని, అందులో భాగంగా పెద్దశంకరంపేట తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. సమస్యల పరిష్కారం కోసం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తహశీల్దార్ గ్రేసిబాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు రవి, రాజుగౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం


సమావేశంలో పాల్గొన్న అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

**సిద్దిపేట రూరల్, అగస్టు 30, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గం ఈఆర్ఓ, ఆర్‌డీఓ ఎస్.రమేష్‌బాబు అధ్యక్షతన బుధవారం సిద్దిపేట తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు 9,10, 11,11ఎ అండ్ 11బి ఫారంలను అందజేశారు. డ్రాఫ్ట్ రోల్‌కు సంబంధించిన విషయాలపై చర్చించారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు జి.మోహన్‌లాల్, కాంగ్రెస్ ఎం.డి.ఇమామ్(అత్తు), బిఎస్‌పి లింగంపల్లి యాదగిరి, బిజెపి బోగి శ్రీనివాస్, ఎన్నికల సహాయ అధికారులు దిలీప్ నాయక్, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి : శ్రీనివాస్‌గౌడ్

**పెద్దశంకరంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ఆగస్టు 31వ తేదీ గురువారం మండల కేంద్రంలో నిర్వహించబోయే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విగ్రం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్ కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా విడతల వారిగా విగ్రం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కంగ్టి, నాగల్‌గిద్ద, మనూర్ మండల కేంద్రాల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు విజయవంతం అయ్యాయని అన్నారు. ఆగస్టు 31న కూడా శంకరంపేట మండల కేంద్రంలోని విగ్రం రామాగౌడ్ కాంప్లెక్స్‌లో సన్ సీడ్ హైదరాబాద్ కుషాయిగూడ ఆసుపత్రి వారి సహకారంతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబోయే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వేతనాల పెంపుపై అర్చకుల హర్షం


ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

**పెద్దశంకరంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** దేవాలయాల్లో ధూప దీప నైవేద్యం పథకం కింద విధులు నిర్వహిస్తున్న అర్చకులకు రూ. 10 వేల పెంచిన వేతనానికి సంబంధించిన జీవో విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ పెద్దశంకరంపేట మండల అర్చకులు బుధవారం స్థానిక మాణిక్య ప్రభు మందిరంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అర్చకుల వేతనాల పెంపుపై ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలంలో ధూప దీప నైవేద్యం పథకం కింద కొత్త ఆలయాల ఎంపికలో కృషి చేసిన స్థానిక శాసన సభ్యులు భూపాల్‌రెడ్డికి ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజారామరాజు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులుకు అర్చకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీడీన్ అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణశర్మ, గుడి సంతోష్ కుమార్, రామచంద్రారావు, రామన్న, సంగన్న, గిరి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం


ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

**మెదక్ అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వంట గ్యాస్ ధరను 200 రూపాయలు, ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ వారికి 400 రూపాయలు తగ్గించి మహిళలకు రాఖీ పౌర్ణమి కానుకగా అందించినందున బుధవారం మెదక్‌లో రాందాస్ చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ మధు, కోరె ఎల్లన్న, మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్, ప్రభాకర్, సంతోష్‌చారి, రంజిత్‌రెడ్డి, పోగుల రాజు, శంకర్‌గౌడ్, చంద్రశేఖర్, దయానందరెడ్డి, నిఖిల్, నాగరాజు, రాహుల్, సన్నీ, బబ్లు, బంటి, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ మహిళామణులకు రాఖీ పౌర్ణమి కానుక

**రామాయంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి మోడి ప్రభుత్వం భారతదేశ మహిళలకు తీపి కబురు చెప్పిందని బిజెపి మహిళా మోర్చ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం నాడు రామాయంపేట పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దామరచెరువు మాజీ సర్పంచి కుస్తీ శంకర్, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షుడు చింతల శేకర్, మండల కోశాధికారి అల్లాడి రమేష్, సీనియర్ నాయకులు వెలుముల రమేష్, పోచమ్మల శ్రీనివాస్, పట్టణ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.


నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# రక్షా బంధనం రమణీయ... ఆత్మీయతల అనురాగం

## నేడు రక్షాబంధన్

**రక్షాబంధన్ పండుగా కేవలం సోదరి, సోదరుల ఆత్మీయతకు మాత్రమే చిహ్నం కాకుండ పలు వర్గాల మధ్య ఐక్యతకు కారణం కావడం ఈ పండుగ ఔనత్యం. అనురాగ బంధాలని ప్రేమాను రాగాలని బలోపేతం చేసే అపురూప పర్వదీనం రాఖీ పౌర్ణమి. శ్రావణ మాసంలో వచ్చే శుభకర వేడుకలలో రక్షా బంధనం రమణీయం. నిండు పున్నమి వేళ సిరి వెన్నెల కురిసే శ్రావణ పుర్ణిమ నాడు ఈ బంధనంలో మమతల మధురిమలు వెల్లివిరుస్తాయి. సామరస్య సంతోషాలు సోదర,సోదరి మణుల మధ్య వ్యక్తం అవుతాయి. ఉత్తర భారతంలో విశేష వ్యాప్తి చేందిన ఈ సంభరం కాల క్రమంలో దేశం అంతటా విస్తరించింది.**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** దేవతారాధన, ప్రకృతి ఆరాధన, ఆత్మీయ అనురాగాల బంధాల కలయికే శ్రావణ మాసం. ఈ మాసంలో వచ్చే పౌర్ణమి మరింత విశిష్టమైన రోజు. ఈ పండుగను హిందువులతోపాటు సిక్కులు, జైనులు జరుపుకుంటారు. రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమిగా పిలిచే పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. అన్నా, చెల్లెళ్లు లేదా అక్క, తమ్ముళ్ల మధ్య ప్రేమాను రాగాలకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు. శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకునే రాఖీ పండుగ సోదర ప్రేమకు సంకేతం. అక్క,లేదా చెల్లెలు సోదరుని చేతికి రాఖీ కట్టి పది కాలాల పాటు చల్లగా ఉండాలని మనసార కోరుకుంటుంది. తమ సుఖాన్ని సంతోషాన్ని కోరుకునే సోదరిపై ఆమె సోదరులకు ఆత్మీయత బలపడి ఆమెను జీవితాంతం రక్షించడానికి కంటికి రెప్పల కాపాడటానికి సిద్ధపర్చడమే ఈ పండుగ ఆంతర్యం. గురువారం నాడు దేశ వ్యాప్తంగా రాఖీ పండుగను ప్రజలు జరుపుకుంటారు.

**పురాణ చరిత్రలో...**

పురాణా గాధ ప్రకారం రాక్షస రాజైన బలి చక్రవర్తి, విష్ణుమూర్తిని శాశ్వతంగా తన పాతాల భవనంలో ఉండిపొమ్మని ప్రార్థించగా అందుకు అంగీకరించిన విష్ణువు అక్కడే ఉండిపోతాడు. ఇది నచ్చని లక్ష్మీదేవి బలి చక్రవర్తి చేతికి రక్షా బంధన్ కడుతుంది. దీంతో బలి చక్రవర్తి ఆమెను తన సోదరిగా బావించి ఆమె కొరిక ప్రకారం విష్ణువు వైకుంతానికి వెళ్లేందుకు అంగీకరిస్తాడు. అలాగే.. కృష్ణుని చేతికి ద్రౌపది, యముని చేతికి రక్షాబంధనాలు కట్టినట్లు పురాణాలు చేబుతాయి.

**చరిత్ర విషయానికి వస్తే...**

చరిత్రను పరిశిలిస్తే నాటి రాజపుత్ర స్త్రీలు పోరుగు రాజులకు ఈ రక్షా బంధనాలు పంపేవారని తెలుస్తుంది. యుద్ధ సమయంలో అలెగ్జాండర్ భార్య రుక్సానా పురుషోత్తమునికి రక్షా బంధనం కట్టిందని ఆ కారణంగా పురుషోత్తముడు ఆమెను సోదరిగా మన్నించి అవకాశం వచ్చినప్పటికి అలెగ్జాండర్‌ను చంపకుండా విడిచిపెట్టాడని చెబుతారు. అలాగే రాణి కర్ణావరి 1535లో బహదూర్ షా దండయాత్ర సమయంలో తన రాజ్యాన్ని కాపాడమని కోరుతూ హుమాయున్‌కి రక్షా బంధనం పంపుతుంది. అయితే సమయానికి హుమాయున్ రాకపోవడంతో శత్రువులు కర్ణావతి భర్తను చంపి రాజ్యాన్ని చేజిక్కించుకుంటారు. దీంతో కర్ణావతి ప్రయోపవేశం చేయగా, హుమాయున్ ఆ శుత్రువులను జయించి, కర్ణావతి కుమారుడిని రాజుగా చేసినట్లు చరిత్రలో చెబుతారు. హిందూ ముస్లీంల ఐక్యతను దేబ్బతీయడానికి బ్రిటిష్ పాలకులు బెంగాల్ విభజనచేయగా విశ్వకవి రవీంధ్రనాథ్ ఠాగూర్ రక్షా బంధన్ స్ఫూర్తిగా హిందూ మహ్మదీయ ఐక్యతను నిలిపారు. లక్షలాది మంది హిందూ ముస్లింలు ఒకరికి ఒకరు రాఖీ కట్టుకోని బెంగాల్ ఒక్కటే అని నినధించడం అధునిక భారత చరిత్రలో నిజంగా అపురూప సన్నివేశం. ఇలా రక్షా బంధన్ పండుగా కేవలం సోదరి, సోదరుల ఆత్మీయతకు మాత్రమే చిహ్నం కాకుండ పలు వర్గాల మధ్య ఐక్యతకు కారణం కావడం ఈ పండుగ ఔనత్యం. అనురాగ బంధాలని ప్రేమాపను రాగాలని బలోపేతం చేసే అపురూప పర్వదీనం రాఖీ పౌర్ణమి. శ్రావణ మాసంలో వచ్చే శుభకర వేడుకలలో రక్షా బంధనం రమణీయం. నిండు పున్నమి వేళ సిరి వెన్నెల కురిసే శ్రావణ పుర్ణిమ నాడు ఈ బంధనంలో మమతల మధురిమలు వెల్లివిరుస్తాయి. సామరస్య సంతోషాలు సోదర,సోదరి మణుల మధ్య వ్యక్తం అవుతాయి. ఉత్తర భారతంలో విశేష వ్యాప్తి చేందిన ఈ సంభరం కాల క్రమంలో దేశం అంతటా విస్తరించింది. అన్నా చెల్లెళ్ళు, అక్క,తమ్ముళ్ల అప్యాయతలకు అందమైన ఆవిష్కరణ రక్షా బంధనం సోదరుడి ఆరోగ్యం శ్రేయస్సు, సంతోషాన్ని ఆకాంక్షిస్తు... సోదరి పవిత్ర హృదయంతో అతని చేతికి రక్షా కంకణాన్ని ధరింపచేస్తుంది. నుదుట తీలకం దిద్ది మంగళ హారతి ఇచ్చి మధుర పదార్థాన్ని సోదరునికి తినిపిస్తుంది. అమ్మ కనబరిచే ఆధరణ, నాన్న కలిగించే బద్రతను ప్రస్ఫుటం చేస్తూ సోదరి తన అనురాగాన్ని సోదరుడి పట్ల ప్రకటిస్తుంది. నేను ధరింప చేసే ఈ రక్షా...నీ భావీ జీవితం అంతా సర్వధా... అండగా ఉంటుంది అనే భావనను వ్యక్తీకరిస్తుంది. సోదరుడికుడి చేతికి సోదరి మంగళ రక్షా బంధనం చేయాలని వ్రతోత్సవ చంద్రిక గ్రంధం చెబుతుంది. రక్షా బంధనం ఉత్సవానికి అనేక పెర్లు ఉన్నారు. రక్షికా పున్నమి, నారికేలా పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి ఇలా అనేక రీతులలో ఈ సందడి వ్యవహారంలో ఉంది. దిన్ని ధర్మబద్ధమైన వేడుకగా పురణాలు నిర్వచించాయి. పాండవులకు జయం సిద్దించడానికి శ్రీ కృష్ణుడు ఒక సూచన చేస్తాడు. ఆ మెరకు ధర్మరాజు తన సోదరులకు మంత్ర పూర్వకంగా రక్షా బంధన మహోత్సవం నిర్వహించాడని మహాభారతం చెబుతుంది. సోదరి మణులతో రక్షా బంధనం దరింప చేసుకున్న వారికి యమ కింకరుల భయం ఎన్నటికి ఉండదని యముడు, తన సోదరి యమునకు చెప్పినట్లు పురాణాలు చెబుతున్నాయి. ధాన శీలుడైన బలి చక్రవర్తికి శ్రీ మహావిష్ణువు తన శక్తిని ఓ కంకణంలో నిక్షిప్తం చేయడం ద్వారా రక్షగా అందచేశాడని విష్ణు పురాణం విశద పరిచింది. శత్రు భయం లేకుండా తన సుపుత్రుడు అఖండ పాలన కోనసాగించాలని ఆకాంక్షిస్తూ... భరతుడికి తల్లి శకుంతలా రక్ష కట్టిందని పురాణ కథనం. రాకా అంటే నిండుదనం పున్నమి అనే అర్థాలు ఉన్నాయి. రాక చంద్రుడు అంటే పున్నమి చంద్రుడు. శ్రావణ పున్నమి నాడు ధరించే రక్షా రాఖీగా స్థిరపడింది. రాఖీ అంటే రక్షిక అది సంవత్సరం పర్యంతం సోదరుడికి రక్షగా నిలిచే మహత్తర కవచం అని ధర్మ సిందులో ఉంది. చరిత్రకంగాను రక్షా బంధనం ఎంతో ప్రశిస్తి చేందింది. చత్రపతి శివాజీ ఏటా పూర్ణిమ నాడు తుల్జా భవాని సమయంలో రక్షా బంధనం చేసుకోని ధర్మ నిబద్ధతకు పనరంకితం అయ్యేవాడని చరిత్ర చేబుతుంది. మరాఠ పాలకుడు పీశ్వ బాజీరావు కాలంలో ఈ పున్నమిని సమైక్యత దీనోత్సవంగా నిర్వహించేవారట.... రాఖీ పండుగా ద్వారా స్వాతంత్రోద్యమ కాలంలో లోకమాన్య భాలగంగాధర్‌తిలక్ భారతీయులలో స్వాతంత్ర్య కాంక్ష రగిలించారు. విశ్వ కవి రవింధ్ర నాథ్ ఠాగూర్ రక్షా బంధన్ సందర్భాన్ని సామాజిక ఐక్యత వారధిగా వినియోగించుకున్నారు. విభిన వర్గాలని ఏకీకృతం చేసిన ఆ కవీంద్రుడు రక్షా బంధనాన్ని ఓ సంబ్రంరంగా నిర్వహించారు. ఇలా రక్షా బంధనోత్సవం ఓ పర్వ దీనంగానే కాక జాతీయ సమగ్రతకు, మత సామరస్యానికి ఉపకరించింది. ఈ పర్వాన్ని రక్షక్ దీవాస్ గా నిర్వహిస్తారు. కోబ్బరి కాయలని సముద్ర జలాలలో వదిలి వర్షాలు సమృద్ధిగా కురువాలని ప్రార్థిస్తారు. శ్రావణ పూర్ణిమను సంతోష్ మాత జన్మదీనోత్సవం గాను పరిగణిస్తారు.



బిఆర్‌ఎస్‌లో చేరిన నాయకులకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## బిఆర్‌ఎస్‌లో చేరిన తుర్కవాడగావ్ నాయకులు

**కంగ్టి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండలంలోని తుర్కవాడగావ్ గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు బుధవారం నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీ లో చేరిన గ్రామానికి చెందిన 30కుటుంబాల ఆయా పార్టీల నాయకులకు ఎమ్మెల్యే పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. గ్రామాల అభివృద్ధికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు బసప్ప, రాజప్ప, సతీష్, దొండిబ, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ఎస్‌కె గంగారాం, సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు కోట లలిత అంజనేయులు, ఎంపిటిసి సభ్యులు అంబాజీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు దిలీప్, నాగప్ప, బీరప్ప, బస్వరాజ్ పాటిల్, రాజప్ప, సోందాస్,అబ్రహం, శిరోమణి, మల్గే బాబు, జర్నప్ప, జోలే విఠల్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న ఛలో హైద్రాబాద్

**మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** గత 9 సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 1న హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద యుఎస్‌పిసి ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు యుఎస్‌పిసి నాయకులు నాగారం శ్రీనివాస్ పేర్కొన్నారు. మహాధర్నాను పురష్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన మనూర్‌లోని ఉన్నత పాఠశాల ఆవరణలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు గుర్తు చేశారు. సెప్టెంబర్ 1 నుంచి పిఆర్‌సి ని కమిటి ఏర్పాటు చేసి మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కొరకు ఇందిరా పార్కువ వద్ద మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని శ్రీనివాస్ సూచించారు. యుఎస్‌పిసి నాయకులు నాగారం శ్రీనివాస్, కంబాపురం అశోక్, అక్కం పాండురంగారెడ్డి, గడీల కిషన్‌రావు, కాశీనాథ్ జాదవ్, మఠం నరేష్, కిషన్ నాయక్, పి రాజశేఖర్, రవీందర్ కుమార్, పొట్టి భూమయ్య, బాబు నాయక్, యండి వశీం, ఏషప్ప, నర్సింలు, రాజశేఖర్, మహిళా నాయకులు శశికళ, పెంట్మ, స్వరూప, మంజుల పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

**నాగల్‌గిద్ద, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర మీ-సేవా జెఎసి పిలుపు మేరకు బుధవారం మండల మీ-సేవా నిర్వాహకులు తమ సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ శివరామ్ క్రిష్ణకు వనతి పత్రం అందచేశారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో రెవిన్యూ కార్యాల యంలో అధికారికి వినతి పత్రం అందించిన సందర్భంగా మీసేవా ఆపరేట ర్ మనోహర్ పాటిల్ మాట్లాడుతూ 2010 సంవత్సరంలో ఉన్న సర్వీసును తిరిగి పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డు, స్టేషనరీ పేపర్లు ఉచితంగా పంపిణి చేయాలని సూచించారు.

## ఎల్‌ఓసి అందజేసిన శేఖ్ ఫరీద్

**జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన నస్రిమ్ పాతిమా ఆనారోగ్యంతో అవస్థలు పడుతుండటంతో మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో బుధవారం డ్రక్ సభ్యులు షేఖ్ ఫరీద్ 1 లక్ష 50వేల రూపాయల ఎల్‌ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. నస్రిమ్ ఫాతిమ అనారోగ్యంతో బాధ పడుతున్నట్లు శేఖ్ ఫరీద్ ఎంపి బిబి పాటిల్ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎంపి వెంటనే సిఎంఆర్‌ఎఫ్ పథకం ద్వార మంజూరు చేయించి ఎల్‌ఓసి అందేలా చేశారన్నారు. చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి, అందుకు సహకరించిన ఎంపి బిబి పాటిల్, నాయకులు శేఖ్ పరీద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కళాకారులు



పాలాభిషేకం చేస్తున్న కళాకారులు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారుల వేతనాలు 30 శాతం పిఆర్‌సీ పెంచి జీవో విడుదల చేసినందులకు కృతజ్ఞతగా బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద జిల్లా టిఎస్‌ఎస్ కళాకారులు సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. 30 శాతం పిఆర్‌సి పెంచి జీవో విడుదల చేసిన బిఆర్‌ఎస్ సర్కారుకు రుణ పడి ఉంటామని కళాకారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి సారథి జిల్లా బాధ్యులు కళాంజలి రాజేష్, పుల్లూరి యాదగిరి, పిల్లుట్ల శ్యామ్, వివి కన్న, మయూరి భాస్కర్, కొమ్ము రవీందర్, వెంకటాపురం రవి, ముదిగొండ నర్సింలు, సనువాల కనకయ్య, దప్పు బాబు, క్రాంతి, కొమ్ము ఎల్లం, గెంటె హరిప్రసాద్, ఎల్లగారి శేఖర్, పిల్లుట్ల ప్రకాష్, పొన్నాల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దాదాయిపల్లిలో కార్డెన్ సర్చ్‌లో సిఐ జార్జ్**

**టేక్మాల్, ఆగస్టు,30 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని దాదాయి పల్లి గ్రామంలో బుధవారం పోలీసులు కార్డన్ సర్చ్ కార్యక్రమంలో నిర్వహించారు. మెదక్ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ బెటాలియన్‌తో కార్డెన్ సర్చ్ నిర్వహించారు ఈ సందర్బంగా అల్లాదుర్గం సిఐ జార్జ్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు అన్‌లైన్ మోసాలకు గురికావొద్దన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండా లన్నారు. మహిళల రక్షణగా షీ టీం పనిచేస్తుందని అవగాహన కల్పించారు. రోడ్ల నడిచే వాహనాలకు అన్ని పత్రాలు కల్గి ఉండాలన్నారు. లేక పోతే ఆ వాహనాలు నేరాలకు పాల్పడిన వారివి కావొచ్చునన్నారు. ఎలాంటి పెపర్లు లేని వాహనాలు కొనుగోలు చేయవద్దన్నారు. అ సాంఘిక శక్తులను అరికట్టేందుకు గాను ప్రత్యేక తనిఖీలు చేస్తున్నామ న్నారు. అనుమనితులను అదుపులోకి తీసుకుంటామన్నారు. ఇందులో టేక్మాల్ ఎస్‌ఐ రమేష్, అల్లాదుర్గం ఎస్ఐ, రేగోడ్ ఎస్ఐ ఎఎస్‌ఐలు దయనంద్ తుక్కయ్యలతో పాటు తదితరులున్నారు.




అవగాహన కల్పిస్తున్న పోలీసులు

# మాజీ ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన విద్యార్థులు



మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు రాఖీ కడుతున్న శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు

**సదాశివపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రక్షాబంధన్ పర్వదినాన్ని పురష్కరించుకుని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ నివాసానికి వెళ్లి బుధవారం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నివాస గృహంలో ఉన్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్‌లు వీరేశం, కోడూరు అంజయ్య, బిఆర్‌ఎస్ యువ నేత చింత సాయినాథ్, నాయకులు ఆంజనేయులు, పాఠశాల కమిటి సభ్యులు చీల మల్లన్న, పాఠశాల కార్యదర్శి సరాబ్ శ్రీనివాస్, డీలర్ బసంతప్ప, మల్లికార్జున్, పాఠశాల పూర్వ విద్యార్థులు కంబాలపల్లి శ్రీహరి తదిత రులకు మీరు మాకు మేము మీకు మనం భారత దేశానికి రక్ష మంత్రాన్ని వల్లిస్తూ విద్యార్థులు రక్షాబంధన్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానా చార్యులు సంగమేశ్వర్, మాతాజీలు పాల్గొన్నారు.

**శెల్గేరలో చెట్లకు రాఖీలు కట్టిన విద్యార్థులు**

**మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండలంలోని శెల్గేర గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం చెట్లకు రాఖీలు కట్టారు. రక్షాబంధన్ కార్యక్రమాన్ని పురష్కరించుకుని విద్యార్థులు మనుషకులు ఆక్సిజన్‌ను అందించే చెట్లకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సర్సప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విలేకర్లు సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరు అరెస్టు

**నారాయణఖేడ్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట అటవీ ప్రాంతంలో జంతువుల కొరకు రాత్రి సమయంలో అటవీ ప్రాంతంలో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నారాయణ ఖేడ్ ఫారెస్టు అధికారి చంద్రశేఖర్‌రావు తెలిపారు. బుధవారం నారాయణఖేడ్ ఫారెస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో జంతువులను నాటు తుపాకులతో వేటాడుతున్నట్లు తమకు ఆయా గ్రామాలకు చెందిన కొందరు రైతులు సమాచారం ఇచ్చారన్నారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు అటవీ ప్రాంతానికి చేరుకుని నాటు తుపాకులతో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మెటుకుంట తండాకు చెందిన రాములునాయక్, జయదేవునాయక్‌లను అదుపులోకి తీసుకుని వారి ఇద్ద ఉన్న నాటు తూపాకీలను స్వాదీనం చేసుకున్న మన్నారు. లైసెన్సు లేకుండా నాటు తూపాకీలు ఉండటం చట్టరిత్యా నేరమన్నారు. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఫారెస్టు అధికారి చంద్రశేఖర్‌రావు తెలిపారు.

## పద్మశాలి జండాను ఆవిష్కరించిన గడ్డం జనార్దన్



పద్మశాలి జండాను ఆవిష్కరిస్తున్న సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్

**జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రఖీ పూర్ణి, మృకంత మహర్షి జయంతి వేడులను ఘనంగా జరుపుకున్నారు. పర్వదినాలను పురష్కరించుకుని పట్టణంలోని మార్కెడేశ్వర ఆలయ ఆవరణలో సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ పద్మశాలి జండాను ఆవిష్కరించి ఒదికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆలయలో మార్కడేయుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్య సమాజ్ వారిచే యజ్ఞ పూజలు, భజనలు, కొరికి ఒకరు రాఖీలు కట్టుకోవడం చేశారు. మార్కండేశ్వర దేవాలయం నుంచి హనుమాన్ ఆలయం మీదుగా నాగుల కట్ట గుండా గడి వెంకటేశ్వర స్వామి ఆలయ వరకు అందంగా అలంకరించిన పల్లకి సేవను కోలాటాల మధ్య ఊరేగించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు సోమ చంద్రశేఖర్, మనోహర్, కోశాధికారి నాందేవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పి రాములు నేత, బండారి సుధీర్, కార్యవర్గ సభ్యులు సుదర్శన్, బండారి దోమల పండరి, ఎరగం విఠల్, సంగం శ్రీనివాస్, బండారి అర్జున్, పద్మ రమేష్, పెగడ శ్రీనివాస్, సతిని గోపాల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు దండి విఠల్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజేష్, కోశాధికారి పండాల జగదీష్, స్వాతి నర్సింలు, గుండెల విజయ్‌కుమార్, పద్మశాలిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి

**- ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు**

**రాయపోల్,ఆగస్టు30 ప్రభాతవార్త :** అమ్మవారి దయవల్ల ప్రజలు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో కలకాలం జీవించాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు.బుధవారం రాయపోల్ మండల పరిధిలోని రామారం గ్రామంలో గ్రామ దేవతల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..ప్రజలు ఆరోగ్యంగా జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చేందాలని అన్నారు.ఆనంతరం రాయపోల్ మండలంలోని కళ్యాణ లక్ష్మి చెక్కులు వచ్చి మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు లబ్దిదారులకు ఎందుకు ఇవ్వడం లేదని తహసీల్దార్‌పై మండిపడ్డారు. తహసీల్దార్ దివ్యకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు.69 కళ్యాణ లక్ష్మి చెక్కుల గడువు ఆగస్టు29తో చెక్కుల గడువు ముగిసిన తనకు ఎందుకు సమాచారం ఇవ్వలేదన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఉమారాణిపై చర్యలు తీసుకోవాలని గజ్వేల్ ఆర్డీవోను కోరారు. రామారం నుండి గుర్రాల సోఫా వరకు రోడ్డు నిర్మాణ పనులపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.రామారం-గొల్లపల్లి-సయ్యద్‌నగర్ మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, మండల నాయకులు రాజాగౌడ్, సురేష్‌గౌడ్, సుఖేందర్‌రెడ్డి,రాజాగౌడ్, బాలరాజ్,వెంకట్‌గౌడ్, షాదుల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కుసంబి నగర్‌లో స్వంత డబ్బులతో రోడ్డు నిర్మాణం

**అల్లాదుర్గం,ఆగస్టు,30 ప్రభాతవార్త:** ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా అల్లాదుర్గం మండలం చిల్వేర గ్రామ పంచాయితీ పరిధిలో గల కుసంబి నగర్ గ్రామంలో స్వంత డబ్బులతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. 161 జాతీయ రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే రహదారి పూర్తిగా పరమ అధ్వాన్నంగా తయారై ద్వీచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడడంతో పలుమార్లు సంబందీత అధికారులకు, గ్రామ ప్రతినిధులకు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు అందరు ఏకమై తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం చేసుకునేందుకు గాను రూ,3 లక్షల రూపాయల వరకు చందాలు చేసుకొని రోడ్డు నిర్మాణానికి నడ్డుం కట్టారు. ప్రభుత్వం తమ గ్రామానికి అభివృది పనులు చేస్తారని ఎదురు చూసిన ఎవరు పట్టించుకోలేదని దీంతో గ్రామస్తులందరం కలిసి రోడ్డు నిర్మానానికి శ్రీకారం చుట్టమన్నారు.



## జహీరాబాద్‌లో ఢిల్లీ వసంత్ ఆత్మీయ సమ్మేళనం

**జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం రాకపోవడంతో గత 9 రోజులుగా వివిధ స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సమాజిక ఉద్యమ కారులు, జయమో జహీరాబాద్ నినాదకర్త ఢిల్లీ వసంత్ భవిష్యత్తు కార్యాచరణకు సిద్దం అవుతున్నాడు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. జహీరాబాద్ నుంచి శాసన సభకు పోటీ చేస్తానని బహిరంగంగా ప్రకటించిన ఢిల్లీ వసంత్ తన అనుచరులతో, వివిధ సంఘాల, రైతు సంఘాల నాయకులతో, కార్మికులతో, మండలాల నాయకులతో పోటీపై చర్చిస్తూ వస్తున్నారు. దళిత బంధుపై కొనసాగుతున్న అవినితిని ఎమ్మెల్యే మాణిక్‌రావును స్వయంగా ప్రశ్నించిన విషయం పాఠకులకు విధితమే. ఇతర పార్టీలో అసంతృప్తిగా ఉన్న నాయకులను సైతం ఢిల్లీ వసంత్ కలుసుకుని చర్చిస్తున్నారు. జహీరాబాద్ ప్రాంత రైతాంగానికి అందించిన సేవలను గుర్తించుకుని తన భవిష్యత్తు కార్యచరణలో సహకరించాలని ఢిల్లీ వసంత్ వినతి చేశారు. కార్యక్రమంలో ఢిల్లీ వసంత్ బృంధం సభ్యులు, రైతు నాయకులు బిల్లిపురం మాధవ్‌రెడ్డి, వివాల్ గోడ్కే, కృష్ణ, యాసీర్ ఖాన్, అశోక్ పాటిల్, నారాయణ, శివప్రసాద్ మాదిన, జైపాల్, పాపన్న, రాజు, విష్ణు, ఓంకార్, శ్రీనివాస్ ముదుగొండ్ల, స్టీవెన్ పాల్గొన్నారు.

## యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ

**సదాశివపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పట్టణంలోని 79 మంది యువకులకు బుధవారం మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ రాష్ట్ర బిఆర్‌ఎస్ యువ నేత చింత సాయినాథ్, 21వ వార్డు కౌన్సిలర్ రేష్మ మోబిన్‌లతో కలిసి యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులను పంపిణి చేశారు. అభివృద్ధిని, ప్రజల క్షేమాన్ని, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాజీ ఎమ్మెల్యే యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందేలా చేశారని రేష్మ మోబిన్ కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు రవి, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిలిగుండ్ల వీరేశం, మనార్టీ అధ్యక్షులు కామెల్, యువత అధ్యక్షులు బిట్ల ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## బర్దీపూర్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**టేక్మాల్, ఆగస్టు,30 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామ విద్యార్థులకు సైకిళ్లను ఎమ్మెల్యే క్రాంతికిరణ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. దాదాయిపల్లి గ్రామానికి నర్సింహరావు హైకోర్టు అడ్వకేట్ సొంత మండలానికి ఎదైన చేయలన్న ఆలోచన వచ్చింది. బర్దీపూర్ నుండి విద్యార్థులు ప్రతి నిత్యం కాలినడకన ముస్లాపూర్ ప్రయాణం చేస్తూ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు సైకిళ్లను అందజేయలన్న ఆలోచన వచ్చింది. అనుకున్నదే తడువుగా గ్రామ కలిసి విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై నర్సింహరావును నాయకులు అభినందించారు. దాదాయ పల్లి గ్రామంలో గోశాల నిర్మాణం చేశారు. వేదపండితుల మధ్య గణపతి హోమం, రుద్ర హోమంలాంటి కార్యక్రమాలు జరిపారు.

## అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం,ఆగస్టు,30 ప్రభాతవార్త:** అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల జెఎసి నాయకులు తహాశీల్దార్‌కు బుధవారం వినతి అందజేశారు. గత ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలకు సంఘీ భావంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు మున్నురు కిషన్, రేగోడ్ మండల మాజీ ఎంపిపి అధ్యక్షుల దిగంబర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బసంత్‌రావు, అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం, జెఎసీ నాయకులు కాల రాములు, గోపాల్, జగన్, శ్రీనివాస్, సంగయ్యలు సంఘీ భవం ప్రకటించారు. అల్లాదుర్గం మండలం నాలుగు మండలాలకు కేంద్రంగా ఉందని ఇప్పటికే వివిధ కార్యాలయాలు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ కార్యాలయాలు అల్లాదుర్గంలో కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా ఆర్డీఓ, డిఎస్పీ కార్యలయాల కోసం మెదక్ వెళ్లాల్సి వస్తుందన్నారు. సుమారు 60 కిలోమీటర్లు వెళ్లోల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. అల్లాదుర్గంను ఇప్పటికైనా రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జెఎసీ నాయకులు రియాజ్, మల్లయ్య, రాములు నాయక్‌లు పాల్గొన్నారు.

## సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలని పాదయాత్ర

**నర్సాపూర్, ఆగస్టు 30.ప్రభాతవార్త:** నర్సాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి కే టికెట్ ఇవ్వాలంటు శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి ప్రవంతి నవీన్‌గుప్త అధ్వర్యంలో బోంత పల్లి దేవస్థానంలో వీరభద్ర ఆలయానికి పాదయాత్ర ప్రారంభించారు.ఈ పాదయాత్ర శివ్వంపేటలో ప్రారంభం కాగా ఈ పాదయాత్రను సుమారు 2 వందల మంది బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనగా శివ్వంపేట మండలం బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రమణగౌడ్ ప్రారంబించారు. ఈ మేరకు శివ్వంపేటలో ప్రారంభమైన ఈ పాదయాత్ర చిన్నగోట్టి ముక్ల మీదుగా చాకిరి మెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద చేరుకుంది. ఈ చాకిరి మెట్లలో శ్రీ సహకారాంజనేయస్వామికి మాజీ సర్పంచ్ ప్రవంతి నవీన్ గుప్త అధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ మదన్‌రెడ్డికే రావాలంటు వేడుకున్నారు. అనంతరం ఈ పాదయాత్ర నర్సాపూర్ చౌరస్తాకు చేరుకోగానే నర్సాపూర్ బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరిలి వచ్చి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్బంగా నర్సాపూర్ చౌరస్తాలో మాజీ సర్పంచ్ ప్రవంతి నవీన్‌గుప్త, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రమణగౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అండదండలతో,ఆయన సహకారంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గాన్నిఎంతగానో అభివృద్ది చేశాడని తెలిపారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి 9 సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో ఎటువంటి అవినీతికి తావులేకుండా అభివృద్ది చేస్తు పార్టీల కతీతంగా ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటు మంచి పేరును తెచ్చుకున్నాడని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పని చేసిన మదన్‌రెడ్డి మళ్ళి సిఎం కెసిఆర్ కరుణించి మూడవ సారి సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కి ఇవ్వాలని కోరారు. ఈ పాదయాత్ర నర్సాపూర్ నుండి గుమ్మడిదల మీదుగా బొంతపల్లి దేవస్థానానికి చేరుకుంది. ఈ ఆలయంలోని వీరభద్ర స్వామికి ప్రత్యేకపూజలు చేశారుఈ మేరకు సిఎం కెసిఆర్ మనస్సు కరిగించేటట్టు చేయాలని ఆ వీరభద్ర స్వామిని ప్రత్యేక పూజలు చేసి మొక్కున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్.బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, శివ్వంపేట బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రమణగౌడ్, పాదయాత్రలో పాల్గొన్న నాయకులు జంగం వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, రవిందర్‌గౌడ్, అంజయ్య, గణేశ్, నారాయణ, వెంకటేష్, సంజీవ్, మల్లేష్, ముత్యాలు, శ్రీనివాస్ ఆంజనేయులు తో పాటు సుమారు 2 వందల మంది పాల్గొన్నారు.



గ్రామస్థులకు సూచనలు చేస్తున్న డిఎస్‌పి వెంకట్‌రెడ్డి

## శెల్గేరలో పోలీసుల నిర్బంధ తనిఖీలు

**-నేరాల నియంత్రణకే అన్న డిఎస్‌పి వెంకట్‌రెడ్డి**

**మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** గ్రామాల్లో నేరాల నియంత్రణకు నిర్బంధ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ డిఎస్‌పి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని శెల్గేర గ్రామంలో పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మనూర్ ఎస్‌ఐ అంబర్యతో కలిసి డిఎస్‌పి మాట్లాడుతూ గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు, అనుమానం వచ్చేలా తిరిగాడుతున్న వ్యక్తులు కానవస్తే వెంటనే 100కు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాలపై వివరించారు. డ్రైవింగ్ లైసెన్సులు లేని వాహనాలను తోలరదని, వాహనాలకు పంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకుని వాహనాలతో రోడ్డెక్కాలని వివరించారు. ప్రభుత్వం నిషేదించిన పదార్థాల జోలికి ఎవరూ వెళ్లకూడదన్నారు. యువత, విద్యార్థులు క్రమ శిక్షణతో రోజులు గడపాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్‌లో తమకు పరిచయం లేని వారితో సంప్రదింపులు జరుపరాదన్నారు. కార్యక్రమంలో సిఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల అదుపుకే కార్డెన్ సెర్చ్ : డిఎస్‌పి



ప్రజలకు సూచనలు చేస్తున్న డిఎస్‌పి రఘు

**జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నేరాల అదుపుకే కమ్యూనిటీ కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డిఎస్‌పి వి రఘు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో పోలీసులతో కలిసి కాలనీలోని గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రఘు మాట్లాడుతూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, ప్రభుత్వం నిషేదించిన పదార్థాలకు (డ్రగ్స్, గంజాయి, నాటు సారా, తంబాలు లాంటివి) దూరంగా ఉండాలని, నిషేదిత పదార్థాలు కొనినా, అమ్మినా నేరమే అని గుర్తు చేశారు. అనుమానిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించినా నేరమే అవుతుందని హెచ్చరించారు. వాహనా లను తోలే టప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్సులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ బి రాజు, రూరల్ సిఐ నోముల వెంకటేష్, పట్టణ ఎస్ఐ కే శ్రీకాంత్, డివిజన్ పరిధిలోని ఆయా ఠాణాల ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి శ్రీకారం

**-భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన జడ్పీ చైర్మన్**



ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి

**పుల్కల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పుల్కల్ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస చారి, బిఆర్‌ఎస్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, పిహెచ్‌సి డాక్టర్ సాయికిరణ్, ఏఎన్‌ఎం వసంత, జ్యోతి, తహసీల్దార్ భాస్కర్‌కుమార్, ఆర్‌ఐ మహదేవ్, ఏకెపి శివలక్ష్మి, కల్పన, లావణ్య, గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షులు లోకేష్, నాయకులు రాజారామ్, దుర్గయ్య, బాబు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు అందజేత

**రాయపోల్,ఆగస్టు30 ప్రభాతవార్త** రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 50 వేల రూపాయలను అందజేసినట్లు రాయపోల్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల రామగౌడ్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..తన సొంత గ్రామమైన మంతూర్ లోపోచమ్మ ఆలయం నూతనంగా నిర్మిస్తున్నారని తన వంతు సహాయంగా 50 రూపాయలను అందజేసామన్నారు. పోచమ్మతల్లి నిర్మించడంతో పాటు ప్రతిష్ట ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలని సూచించారు.

## ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదం

**నర్సాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సమాజంలో వ్యక్తి తనను తాను ఎలా రక్షించుకునేందుకు కరాటే మార్షల్ ఆర్ట్స్ ఎంతో దోహద పడతాయని తెలంగాణా కరాటే అకాడమీ అధ్యక్షులు గుర్రాల అశోక్, ఇండియా చీఫ్ నాగేశ్ లు పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రెంజుకి చోటు ఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా నేషనల్ లేవల్ కరాటే చాంపియన్ షిప్ ఆదివారం కేశవ గార్డెన్ చౌదుప్పల్ హైద్రాబాద్ లో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కరాటే పోటీలకు నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామానికి చెందిన సుమారు 25 మంది విద్యార్థులు కరాటే పోటీల్లో పాల్గొన్నారని వారిలో 15 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారన్నారు. మరో పది మంది విద్యార్థులు సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. ప్రసన్న గోల్డ్ మెడల్ బ్రాండ్ చాంపియన్ షిప్ సాధించగా.లక్ష్మి ప్రసన్న ,సాయివర్షిత్,రవితేజ ,శ్రీకాంత్ సాయి,సిద్ధార్థ, నరెందర్, చందన, హేమంత్, అరవింద్, సాయిరాం, సాయిగణేశ్‌లు గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు.గ్ఞణేశ్, నవీన్ ,భరత్ కరుణాకర్, శివమణి, రాకేశ్ సిల్వర్ మెడల్స్ సాదించారని తెలిపారు.గెలుపొందిన విద్యార్థులను రెంజుకి చోటు ఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ అధ్యక్షులు కరాటే మాస్టర్ జి.అశోక్,ఇండియా చీఫ్ నాగేశ్ మాస్టర్, నవీన్ మాస్టర్లు విజేతలను అభినందించారు.

## గ్రామ దేవతల ఉత్సవాల్లో మామిడి మోహన్‌రెడ్డి

**రాయపోల్,ఆగస్టు30 ప్రభాతవార్త** రాయపోల్ మండల పరిధిలోని రామారం గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల ఉత్సవాల్లో దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులుమామిడి మోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి,వైస్ ఎంపీపీ రాజిరెడ్డి,గ్రామ సర్పంచ్‌వంజరి సరోజన హన్మంతు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.